# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

సోమవారం | 05 జనవరి , 2026 | పేజీలు : 07





నమ్మిన సిద్ధాంతం కోసం తుదివరకు పోరాడిన హనుమంత

# ప్రజల కోసం పనిచేస్తే ... ప్రజల హృదయాల్లో

### సిపిఐ రాష్ట్ర నాయకులు పోటు ప్రసాద్ సంతాప సభలో సిపిఐ నారాయణ వ్యాఖ్య

**ప్రజాపక్షం/గరిడేపల్లి :** ప్రజల కోసం పనిచేసేవారు ప్రజల కోసం జీవించేవారు ప్రజల హృదయాల్లో ఎల్లప్పటికి జీవించే ఉంటారని సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె నారాయణ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రంగాపురం గ్రామంలో దివంగత సిపిఐ నాయకులు పోటు ప్రసాద్ స్థూపాన్ని ఆవిష్కరించిన అనంతరం జరిగిన బహిరగం సభలో ఆయన మాట్లాడారు. దేశంలో కమ్యూనిజం లేకుండా చేస్తామని మోడీ, అమిత్‌షా ద్వయం బీరాలు పలుకుతున్నారని, కమ్యూనిజాన్ని అంతమొందించడం అంత సులువు కాదని అన్నారు. ఈ దేశంలోని పౌరులు అనుభవిస్తున్న అన్ని సౌకర్యాలు అలాగే ఈ దేశంలోని బడుగు బలహీన వర్గాల సమస్యలు పరిష్కారం అయ్యాయి అంటే అందుకు కారణం కమ్యూనిస్టులు అని కమ్యూనిస్టు పార్టీ చేసిన పోరాటాల ఫలితంగానే పాలకులు దిగివచ్చి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నారని స్పష్టం చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ వెనుజుల దేశంపై అమెరికా దాడి తీవ్రంగా ఖండిస్తున్నామని, అమెరికా దేశం ఒక ప్రపంచ నియంతగా ప్రవర్తిస్తుందని నిత్యం ప్రపంచంలోని ఏదో ఒక దేశంతో కయ్యాలు పెట్టుకుంటూ ప్రపంచంలో అశాంతిని నెలకొల్పుతున్నదని, ట్రంప్ అనేవాడు ప్రపంచానికి కంపుగా మారాడని ప్రపంచంలోని అభ్యుదయవాదులు, ప్రజాస్వామ్యవాదులు ఈ దాడులను తీవ్రంగా ఖండించాలని కోరారు. బహిరంగ సభకు జిల్లా సిపిఐ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు భాగం హేమంతరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సిపిఐ, సిపిఎం ఖమ్మం జిల్లాల కార్యదర్శులు దండి సురేష్, నున్నా రాజేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ధనుంజయ నాయుడు, యల్లావుల రాములు, ఉస్తెల నారాయణరెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు, ఉస్తెల సృజన, కంబాల శ్రీనివాస్, దేవరం మల్లీశ్వరి, గుండు వెంకటేశ్వర్లు, నంద్యాల రామిరెడ్డి, సాయబెల్లి, పోటు కళావతి, పోటు చింటుబాబు, పోటు కృష్ణబాబు, మండల సిపిఐ కార్యదర్శి కడియాల అప్పయ్య, రంగాపురం గ్రామ సర్పంచ్ కట్టా కళ్యాణి, గానుగు బండ సర్పంచ్ కడియాల పద్మ, పోటు పూర్ణచంద్ర రావు, అమరారపు పున్నయ్య, చిల్లంచర్ల ప్రభాకర్ పాల్గొన్నారు.





# కెసిఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణకు తీవ్రనష్టం

### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**ప్రజాపక్షం/నకిరేకల్ :** తెలంగాణ నీళ్లు,నిధులు, నియామకాల నినాదాలతో అధికారంలోకి వచ్చిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్,పదేళ్ల పాలనలోరాష్ట్రప్రయోజనాలను పక్కనపెట్టి తెలంగాణకు తీవ్ర నష్టం కలిగించారని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆరోపించారు.అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర నీటి పారుదల అంశంపై జరిగిన చర్చలో ఆయన పాల్గొన్నారు.పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ప్రస్తావించిన ఆయన,ఈ ప్రాజెక్టు వ్యవహారం రాసుకుంటే రామాయణం, చెప్పుకుంటే మహాభారతం అన్నంతగాలోపాలు, తప్పిదాలతో నిండిపోయిందన్నారు.తెలంగాణ వాదాన్ని అడ్డం పెట్టుకుని రెండుపర్యాయాలు ముఖ్యమంత్రిగా కొనసాగిన కేసీఆర్,ప్రజలమనోభావాలను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్నారని విమర్శించారు.తెలంగాణ ఉద్యమ సమయంలో కృష్ణా నది నీళ్లపై గద్దర్ ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చిన విషయాన్ని గుర్తు చేసిన ఆయన,రాష్ట్రం ఏర్పడిన తర్వాత జూరాల నుంచి శ్రీశైలానికి ప్రాజెక్టుల రూపకల్పన ఎందుకు మార్చారో ఇప్పటికీ స్పష్టత లేదన్నారు.ఈ నిర్ణయాల వల్ల మహబూబ్‌నగర్,నల్లగొండ జిల్లాలకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు.బ్రాహ్మణవెల్లంల,శివన్నగూడెం ప్రాజెక్టులకు ఆనకట్టలు నిర్మించినప్పటికీ నీటి మూలాలపై స్పష్టత లేదని అన్నారు.కేసీఆర్ పాలనలో నల్లగొండ జిల్లాలో ఒక్క నీటిపారుదల ప్రాజెక్టు కూడా పూర్తికాలేదని వేముల వీరేశం స్పష్టం చేశారు. పక్క రాష్ట్రాలతో అంతర్గత ఒప్పందాలు చేసుకుని తెలంగాణ నీటి హక్కులను తాకట్టుపెట్టారనిఆరోపించారు.ఈవ్యవహారాలపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# ఓటరు జాబితాల్లో పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/యాదాద్రి :** ఓటరు జాబితాల్లో పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి వార్డుకు సంబంధించిన ఓటర్ల వివరాలు కీలకమని, ఎన్నికల నిర్వహణకు ఈ ప్రక్రియ ఎంతో కీలకమని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. ఆదివారం భువనగిరి, ఆలేరు, యాదగిరిగుట్ట మున్సిపాలిటీలను అదనపు కలెక్టర్ సందర్శించి 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా కార్యాలయంకు విచ్చేసి, డ్రాఫ్ట్ ఓటర్ లిస్టును పరిశీలించారు, డ్రాఫ్ట్ ఓటర్ లిస్టులో ఏమైనా మార్పులు చేర్పుల కొరకు ఫిర్యాదులు అందితే వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో ప్రజలకు ఎవ్వరికైననూ ఎటువంటి అభ్యంతరములు , ఫిర్యాదులు ఉన్న యెడల అట్టి ఆర్జీలను స్వీకరించుటకు గాను కార్యాలయంలో ఏర్పాటు చేయబడిన ప్రత్యేక కౌంటర్‌ను సందర్శించి వివరములు అడిగి తెలుసుకున్నారు. ఈ విధముగా వచ్చినటువంటి అభ్యంతరములను ఏరోజుకారోజు విచారణ నిర్వహించి పరిష్కరించగలరని సంబంధిత అధికారులను ఆదేశించారు. రాబోయే ఎన్నికలకు కూడా యాక్షన్ ప్లాన్ రూపొందించుకొని అన్నింటిని ముందస్తుగా సమకూర్చుకోగలరని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మేనేజర్ , సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రాణవాయువుకే ప్రాణాంతకంగా మారిన తెగులు..

### నిశ్శబ్దంగా కూలిపోతున్న వేప చెట్లు



**ప్రజాపక్షం/నందికొండ:** పర్యావరణానికి రక్షణ కవచంగా నిలిచిన వేప చెట్లు నేడు తెగుళ్ల దాడితో నిశ్శబ్దంగా నశిస్తున్నాయి. నాగార్జునసాగర్ లో ప్రతీ చోట విస్తృతంగా కనిపించే వేప చెట్లపై తెగుళ్ల దాడి తీవ్రంగా పెరిగింది. ఆకులు ముడుచుకోవడం, పసుపు రంగు మారడం, చివరికి చెట్లు ఎండిపోవడం వంటి దృశ్యాలు సాగర్ లో సాధారణంగా మారడంతో అందరిని ఆందోళనకు గురిచేస్తోంది.లీఫ్ మైనర్, స్కేల్ ఇన్సెక్ట్స్, గొంగళిపురుగులు వంటి కీటకాలు వేప చెట్లపై దాడి చేయడంతో ఆకుల నాశనం వేగంగా జరుగుతోంది. దీని ప్రభావంతో చెట్లలో ఆహార తయారీ ప్రక్రియ నిలిచిపోవడంతో పాటు, చెట్లు జీవశక్తిని కోల్పోయి మెల్లగా కూలిపోతున్నాయి.వేప చెట్టు గాలిని శుద్ధి చేయడంలో,ఉష్ణోగ్రత నియంత్రణలో,ఆరోగ్య రక్షణలో కీలక పాత్ర పోషిస్తుందని పర్యావరణ నిపుణులు చెబుతున్నారు. మిక్కిలి ఔషధ గుణాలు కలిగిన వేప ఆకులు, కాయలు, తొక్క, గింజలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల జీవన ఆధారంగా ఉన్నాయి. ఇలాంటి చెట్లు నశించడం అంటే కేవలం ఒక చెట్టు కూలిపోవడం కాదు మానవాళి జీవన విధానం కూలిపోవడమే.ఇలాంటి చెట్లు నశించడం కేవలం ప్రకృతి నష్టమే కాకుండా మానవ ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు.రసాయనాల అధిక వినియోగం, వాతావరణ మార్పులు, చెట్ల సంరక్షణపై నిర్లక్ష్యం వల్ల తెగుళ్ల వ్యాప్తి పెరిగినట్లు పర్యావరణ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రకృతి మనకు ఇచ్చిన అమూల్యమైన సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరని. ఇప్పటికైనా వేప చెట్ల సంరక్షణపై అవగాహన పెంచుకొని, సమిష్టిగా చర్యలు తీసుకుంటేనే రేపటి తరాలకు పచ్చని భవిష్యత్తు అందించగలుగుతాం లేదంటే వేప చెట్లు అరుదైన జాతిగా మారే ప్రమాదం ఉందని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు.



## రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఈశ్వర్

**ప్రజాపక్షం/చిట్యాలః** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం ఏపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న వాలుగొండ ఈశ్వర్ రాష్ట్ర స్థాయి వైజానికి ప్రదర్శన పోటీలకు ఎంపికయ్యాడు. జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి వైజానిక ప్రదర్శనలో ఎమర్జింగ్ టెక్నాలజీ విభాగంలో 'హ్యూమన్ బ్లెడ్ డయాలసిస్ మిషన్' ను ప్రదర్శించి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని పొందాడు. జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం భిక్షపతి చేతి మీదుగా బహుమతిని అందుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు డి గోపాల్‌రెడ్డి తదితర ఉపాధ్యాయులు ఈశ్వర్‌ను ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు.

## రామగిరికి ధన్యవాదాలు



**ప్రజాపక్షం/చివ్వెంల** ః ఇటీవల నిర్వహించిన గ్రామ పంచాయితీ ఎన్నికల్లో చివ్వెంల మండలంలోని తిమ్మాపురం గ్రామ పంచాయితికి చెందిన జానయ్య మెజార్టీతో సర్పంచ్‌గా విజయం సాధించారు. తన విజయంలో కీలకపాత్ర పోషించిన బిఆర్ఎస్ జిల్లా నాయకుడు రామగిరి నగేష్‌ను శనివారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు. అనంతరం సర్పంచ్ జానయ్య మాట్లాడుతూ గ్రామాభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తానని, పార్టీలకతీతంగా గ్రామంలోని ప్రతి ఒక్కరిని సమానంగా చూసుకుంటూ ముందుకు సాగుతానని తెలిపారు. తిమ్మాపురం గ్రామానికి చెందిన జటంగి నాగరాజు, సంజీవరెడ్డి, విజయ్ పాల్గొన్నారు.

## టిపిఇడిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ ః** తెలంగాణ ప్రయివేట్ ఎలక్ట్రికల్ టెక్నిషియన్స్ ఫెడరేషన్ (టిపిఇటిఎఫ్) నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్ ఆవిష్కరించారు. ఆదివారం పట్టణంలోని శ్రీ గ్రాండ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ పెరుగుతున్న టెక్నాలజికి అనుగుణంగా వాటిపై అవగాహన పెంచుకోవాలన్నారు. కస్టమర్లకు అభిరుచులకు అనుగుణంగా వారికి సర్వీసులు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యండి అంజద్అలీ, కుమ్మరికుంట్ల వేణుగోపాల్, ఎలిమినేటి అభినయ్, రాజేష్ నాయక్, రావుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## జగద్గిరిగుట్ట బస్సు సర్వీసును ప్రజలు సద్వినియోగం

**ప్రజాపక్షం/తుంగతుర్తి ః** మండల పరిధిలోని తుంగతుర్తి, అన్నారం, సంగెం గ్రామాల నుండి నూతనకల్, సూర్యాపేటకు వెళ్లే జగద్గిరిగుట్ట బస్ సర్వీసును అన్నారం సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పంచాయితీ పాలకవర్గం, గ్రామస్తులు కలిసి ఘనంగా స్వాగంత పలికారు. బస్ డ్రైవర్, కండక్టర్‌లను శాలువాలతో సన్మానించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ జగద్గిరిగుట్ట బస్ డిపో మేనేజర్‌తో మాట్లాడి గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు బస్ సర్వీసును ఏర్పాటు చేయాలని ఫోన్‌లో మాట్లాడినట్లు తెలిపారు. ఆయన సానుకూలంగా స్పందించి బస్సు సర్వీసును పునరుద్ధరించినట్లు వివరించారు. ఈ వారం ఉదయం 8.30 గంటలకు, సాయంత్రం 4 గంటలకు అన్నారం గ్రామానికి బస్ సర్వీసు చేరుకుంటుందని తెలిపారు. పునరుద్ధరించిన బస్ సర్వీసును గ్రామ ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సరిత, బింగి వెంకటేశ్వర్లు, బల్లెం ప్రవీణ్, కడారి సుకన్య, మరికంటి జానకమ్మ, పరాల ఉమ, దొంగరి శ్రీనివాస్ పాల్గొన్నారు.



## ప్రముఖ విద్యావేత్త ఎంఎన్‌రెడ్డి కన్నుమూత



**ప్రజాపక్షం/చిట్యాలః** నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణానికి చెందిన విద్యావేత్త ఆచార్యులు ముప్ప నర్సింహ్మారెడ్డి అనారోగ్య సమస్యలతో ఆదివారం రోజున కన్నుమూశారు. ఉస్మానియా యూనివర్సిటిలో ఉన్నత విద్యాభ్యాసం చేసిన ఆయన అదే యూనివర్సిటిలో 30 సంవత్సరాలకు పైగా వివిధ విభాగాలలో విశిష్ట సేవలను అందించారు. లెక్చరర్, రీడర్‌గా పనిచేశారు. భూవిజాన విభాగంలో ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తూ, విభాగాధిపతిగా కూడా బాధ్యతలు నిర్వహించారు. 8 మంది పిహెచ్‌డి విద్యార్ధులకు మార్గనిర్దేశం చేసి, జాతీయ స్థాయి పరిశోధన ప్రాజెక్టులకు విలువైన సేవలు అందించారు. 1989లో నిర్వహించిన 8వ భారతీయ అంటార్కిటికా శాస్త్రయాత్రలో భారతీయ విశ్వవిద్యాలయాల తరపున ఏకైక ప్రతినిధిగా పాల్గొని విశేష ప్రశంసా పత్రాన్ని పొందారు. 2004 నుండి 2007 వరకు స్వామి రామనంద తీర్థ గ్రామీణ సంస్థ చైర్మన్‌గా విధులను నిర్వర్తించారు. ఢిల్లీ ఐఐటి గవర్నింగ్ బాడీ సభ్యుడిగా సేవలందించారు. ఆయన మృతి పట్ల పట్టణానికి చెందిన పలువురు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## కాంగ్రెస్ మోసాలను ఎండగడుతాం

**ప్రజాపక్షం/చిట్యాలః** మోసపూరిత మాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ఎండగడతామని నల్లగొండ జిల్లా నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలోని 8వ వార్డులోని చంద్రపురి కాలనిలో ఇంటింటికి తిరిగి అధికార కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలపై తయారు చేసిన బాకీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన నాటి నుండి మోసపూరిత పంథాను కొనసాగిస్తుందే తప్ప అభివృద్ధిపై ఏ మాత్రం దృష్టి సారించడం లేదని విమర్శించారు. చిట్యాల మున్సిపాలిటికి బిఆర్ఎస్ హయాంలో కోట్ల రూపాయలతో సిసి రోడ్లు, మురికి కాలువలు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, వైకుంఠదామం, కుల భవన సంఘాలు ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. కాగా ప్రస్తుత కాంగ్రెస్ ఎంఎల్ఏ రెండేళ్ళలో ఒక్కరోజు కూడా పట్టణంలో తిరిగిన దాఖలాలు లేవన్నారు. ఎన్నికలు వస్తేనే హడావుడి చేసే కాంగ్రెస్ పార్టీని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఓడించాలని చిరుమర్తి అన్నారు.



## నరసింహ మరణం హమాలీ సంఘానికి తీరనిలోటు



**ప్రజాపక్షం/రామన్నపేట** : రామన్నపేట మాజీ ఎంపీటీసీ, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు మరియు సివిల్ సప్లై హమాలి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొరిగే నరసింహ మరణం హమాలీ సంఘానికి తీరనిలోటని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ అన్నారు. ఆదివారం రామన్నపేట మండల కేంద్రంలో జరిగిన గొరిగే నర్సింహ దశదినకర్మలో సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ మధ్యతరగతి కుటుంబానికి చెందిన నరసింహ గత 30 సంవత్సరాలుగా సివిల్ సప్లై కార్పొరేషన్‌లో హమాలిగా పనిచేస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటూ హమాలీ సంఘం నాయకునిగా పనిచేస్తూ అనేక పోరాటాలు నిర్వహించారని, రామన్నపేటలో ఎంపీటీసీగా ప్రజలకు సేవలు అందించి అందరి మన్నలను పొందారని ఆయన అన్నారు. గొరిగే నరసింహ మృతికి సంతాపం మరియు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండలం కార్యదర్శి ఉట్కూరి నరసింహ, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు బత్తుల సత్యం, ప్రధాన కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి రచ్చ యాదగిరి, సివిల్ సప్లై హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు పల్లె శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు పాపగళ్ల శంకరయ్య, గొరిగే శంకరయ్య, పురుగుల రవి, స్వామి, అంజయ్య, పురుగుల శ్రీను, రవి, మహేష్, రమేష్, జీడయ్య, నగేష్, బాలరాజు, ఉప్పలయ్య, హమాలీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రానికి శ్రీరామ రక్ష బీఆర్ఎస్

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష బీఆర్ఎస్ పార్టీనేనని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు, ఎన్‌బీఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ నల్లమోతు సిద్దార్థ అన్నారు. పట్టణంలోని 47వ వార్డు ఇస్లాంపురంకు చెందిన కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఎంఏఅలీ, ఆయన సతీమణి రుక్సానబేగం సహా 200 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, అన్నభీమోజు నాగార్జునచారి, మగ్ధుంపాషా, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, ఇలియాస్‌ఖాన్, మాజీద్, జీడీఆర్ జాని, షోయబ్, నాగభూషణం తదితరులు ఉన్నారు.


## 'చైతన్య'లో సంక్రాంతి సంబురాలు




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని కేశవనగర్ కాలనీలోగల శ్రీచైతన్య స్కూల్ బ్రాంచ్3లో ఆదివారం ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను నల్లగొండ జోన్ ఏజీఎం కె.సుజిత, జిల్లా అకడమిక్ కోఆర్డినేటర్ వెంకట్, బ్రాంచ్ ప్రిన్సిపాల్ ఆర్.శ్రీనివాసచారిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా భోగి మంటలు, ముగ్గుల పోటీలు, పొంగళ్లు తయారీ, పిండి వంటలు, భోగిపళ్లు, గాలి పటాలు ఎగురవేత, వివిధ రకాల నృత్యాలు నిర్వహించడం జరిగింది. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు పాఠశాల ఛైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్యలు అభినందనలు ఎతలిపారు. కార్యక్రమంలో పే రోల్ మేనేజర్ రామ్మోహన్, జోనల్ అకౌంటెంట్ నాగేంద్ర, జోనల్ అకడమిక్ కోఆర్డినేటర్ వెంకట్, బ్రాంచ్ 3 ఐపీఎస్ ఇన్‌చార్జి శ్రీను, హఫీజ్, శ్రీనివాసరావు, మహేష్, ఖాసీం పాల్గొన్నారు.

## బిసిలకు స్థానం కల్పించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఆర్టీఐ కమీషనర్ల నియామకాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు తీవ్ర అన్యాయం చేసిందని, బీసీలకు స్థానం కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డిని ఆదివారం ఈమెయిల్ ద్వారా విజ్ఞప్తి చేసినట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. ఆదివారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ 7నెలల క్రితం రాష్ట్ర ప్రభుత్వం సమాచార హక్కు చట్టం చీఫ్ కమీషనర్, నలుగురు కమీషనర్లుగా నిమయిస్తే అందులో ఒక్క బీసీని కూడా నియమించకపోవడం చాలా బాధాకరమని, గతంలో నియమించిన కార్పోరేషన్ ఛైర్మన్లలో కూడా 60శాతంకు పైగా బీసీలకు ఇలాగే అన్యాయం జరిగిందని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయం పాటించి బీసీలపై కాంగ్రెస్ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు.



## క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** విశ్వాస పరిచర్య ప్రార్ధన మందిరం వారు రూపొందించిన క్యాలెండర్‌ను ఫెయిత బంజారా ఆశ్రమ వ్యవస్థాపకులు, సామాజిక వేత్త, పాస్టర్ ధీరావత్ హన్యానాయక్ ఆదివారం ఆవిష్కరించి ఆశ్రమ చిన్నారులకు, వృద్ధులకు పండ్లు, మిఠాయిలు పంపిణి చేశారు. 2026 సంవత్సరంలో ప్రజలు సుఖసంతోషాల మధ్య జీవించాలని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. కార్యక్రమంలో రమాబాయి, సుధారాణి, చిన్నారులు పాల్గొన్నారు.





## పూర్వ విద్యార్థుల సమ్మేళం

**ప్రజాపక్షం/ఆలేరు** : ఆలేరు మండలం శారాజీపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000 /2001 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు 25వ సిల్వర్ జూబ్లీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఒకే తరగతిలో చదువుకున్న మిత్రులు 25 సంవత్సరాల అనంతరం మళ్లీ కలుసుకోవడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో చిలుకు స్వామి, శ్రీధర్, మహేందర్, చిలుకు నాగరాజు, నరసింహస్వామి, దూడల వెంకటేష్, భువనేశ్వరి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## దశరథ గౌడ్‌కు అభినందన



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం)** : బిఆర్ఎస్ నూతన సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్‌ను మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, ఆలేరు మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అభినందించారు. మోత్కూరు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్, మాజీ శ్రీ రామలింగేశ్వర దేవస్థాన చైర్మన్, కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు దశరథ గౌడ్ కరోనా కాలంలో ఆత్మకూరు గ్రామంలోనే కాకుండా మండలంలోని పలు గ్రామాలలో ఎంతోమందికి నిత్యవసర సరుకులు అందజేశారు.

## ఆర్థిక సహాయం అందజేత



**ప్రజాపక్షం/ఆలేరు** : ఆలేరు మండలంలోని శ్రీనివాస పురం గ్రామానికి చెందిన చౌడ బోయిన మల్లేష్ ఇటీవల మృతి చెందగా గ్రామ సర్పంచ్ వడ్ల శోభన్ బాబు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పి రూ.5000 ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం ఇస్తారీ, వార్డు సభ్యులు చౌడబోయిన కనకయ్య, అంజయ్య, లావణ్య, రవి, సురేష్, నరేష్, సుధాకర్, మైసయ్య, అంజయ్య, ఇండ్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఆర్థిక సహాయం అందజేత



**ప్రజాపక్షం/రామన్నపేట** : యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు నకిరే కంటి ఎల్లయ్య తల్లి నకిరే కంటి మల్లమ్మ అనారోగ్యంతో మరణించారు. మల్లమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలవేసి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్న వెల్లంకి గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి అంత్యక్రియల కోసం రూ.5000 కుటుంబ సభ్యులకు అందజేసి ఎల్లవేళలా అండగా ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి పిట్టె మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు తలారి నరసింహ పాల్గొన్నారు.

## నిమ్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా శ్రీనివాస్ నియామకం



**ప్రజాపక్షం/తుంగతుర్తి** : నిజాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ (నిమ్స్)లో డిపార్టుమెంట్ ఆఫ్ క్లీనికల్ ఫార్మా కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా గుండగాని శ్రీనివాస్ నియమితులయ్యారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం గానుగుబండ గ్రామానికి చెందిన శ్రీనివాస్ ఇప్పటికే తెలంగాణ మెడికల్ కౌన్సిల్‌కు వైస్ చైర్మన్‌గా కొనసాగుతున్నారు. 2017 నుంచి 2020 వరకు ఇదే నిమ్స్‌లో సీనియర్ రెసిడెంట్ సూపర్ స్పెషాలిటి డాక్టర్‌గా మొదటిసారిగా పనిచేసి నేడు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా రావడం విశేషం. కాకతీయ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ పూర్తి చేసిన శ్రీనివాస్ ఉస్మానియా మెడికల్ కళాశాలలో ఎండి కోర్సు పూర్తి చేశారు. ముఖ్యంగా ఉస్మానియా, నిమ్స్ ఆసుపత్రిలో వివిధ హోదాల్లో విధులు నిర్వహిస్తున్నప్పుడు వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజానికానికి ఉచితంగా పలు వైద్య సేవలు అందించి ప్రశంసలు పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు భగవంతునిలో వైద్యున్ని చూస్తున్న సందర్భంలో వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా వైద్య సేవలు అందించాలనేది నా తపన అన్నారు. ఆసుపత్రుల్లోకి వచ్చే పేదలందరికి నాణ్యమైన వైద్యసేవలు అందించడమే లక్ష్యంగా సాగుతామని తెలిపారు. వైద్యరంగంలో క్లినికల్ రీసెర్చ్ విభాగంలో పరిశోధనలు చేపట్టడంలో ప్రధాన భూమిక పోషిస్తానని వివరించారు.

## ఘనంగా శ్రీ వేంకటేశ్వర స్వామి సహస్ర నామార్చన



**ప్రజాపక్షం/యాదాద్రి** : కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతఃకాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించారు. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించారు. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేద మంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దివ్య క్షేత్రంలో జల నారాయణ స్వామి వారికి మంగళహారతులు సమర్పించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు మానేపల్లి రామారావు, మురళీకృష్ణ, గోపీకృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## దళిత బంధు నిధులను విడుదల చేయాలి



**ప్రజాపక్షం/మోత్కూర్** : రెండవ విడత దళిత బంధు లబ్ధిదారుల ఖాతాలో జమ చేసిన ఫ్రీజింగ్‌లో పెట్టిన నిధులు వెంటనే విడుదల చేయించాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలుకు లబ్ధిదారులు వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దళితుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ దళితులు ఆర్థికంగా బలపడాలని గత ప్రభుత్వం నవంబర్ 2023లో దళిత బంధు పథకాన్ని అమలు చేసింది. ఈ పథకం రాష్ట్ర వ్యాప్తంగా విడతల వారిగా అమలు చేసేలా ప్రణాళిక రూపొందించింది. ఈ పథకంలో భాగంగా తుంగతుర్తి నియోజకవర్గంలో మోత్కూరు, అడ్డగూడూరు మండలాలకు సంబంధించిన 254 మంది లబ్ధిదారులను ఎంపికచేసి, వారి వ్యక్తిగత అకౌంట్‌లలో మూడు లక్షల రూపాయలు జమచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత బంధు లబ్ధిదారులు మోత్కూరు రమేష్, కూరెళ్ళ విష్ణు, చెడిపెల్లి రఘుపతి, చుక్క వెంకన్న, బందెల శ్రీనివాస్, కూరెళ్ళ రమేష్, కూరెళ్ళ వెంకన్న, దాసరి నరేష్, బోనాల మహేందర్, ఎర్రబెల్లి పరశురాములు, మెంట నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి కెమెరాలకు చామల ఫౌండేషన్ విరాళం

**ప్రజాపక్షం/మోటకొండూర్** : మోటకొండూర్ మండల కేంద్రంలో సిసి కెమెరాల ఏర్పాటుకు చామల పౌండేషన్ ఫౌండర్స్ చామల బానుచందర్ రెడ్డి, ఉదయచందర్ రెడ్డిలు మోటకొండూర్ ఎస్ఐ డి.అశోక్‌కు రూ.60 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ అశోక్ మాట్లాడుతూ గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలు అరికట్టే అవకాశం ఉందని, ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసుతో సమానమని, సీసీ కెమెరాల వల్ల భద్రత ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. అనంతరం చామల భాను చందర్ రెడ్డి, ఉదయ్ చందర్ రెడ్డిలను ఎస్సై శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో చామల మహేందర్ రెడ్డి, సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జూకంటి మదు, బుగ్గ కొంరయ్య బాల్ద రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.





## యువత ఉపాధి అవకాశాలు పెంపొందించుకోవాలి

**ప్రజాపక్షం/ఆలేరు** : యువత ఉపాధి అవకాశాలను పెంపొందించుకొని ఆర్థికంగా ఎదగడంతో పాటుగా తమతో పాటు ఇతరులకు కూడా ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని ఆలేరు మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఆలేరు మున్సిపల్ కేంద్రంలో సూర్యకిరణ్, ప్రశాంత్, రజినీకాంత్ కలిసి ఏర్పాటు చేసిన నూతన ఎస్‌పీఆర్ ట్రేడర్స్ పెయింట్ షాప్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ స్వయం ఉపాధి ద్వారా యువత ఆర్థికంగా బలపడాలని, ఇటువంటి వ్యాపారాలు స్థానిక ఉపాధి అవకాశాలను పెంచుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ బేతి రాములు, కోహెడ శ్రీనివాస్, గంగాధరి సుదీర్, పంతం కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామానికి యువత చేయూత



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్** : మండలంలోని పొట్లపహాడ్ గ్రామానికి చెందిన కొందరు యువకులు వారి గ్రామాన్ని వారే అభివృద్ధి చేసుకోవడంలో ముందున్నారు. ఎవరో వస్తారు ఎవరో చేస్తారని వాళ్ళు ఎదురుచూడకుండా వారి గ్రామంలోని సమస్యలు వారే తీర్చుకుంటున్నారు. అక్కడి యువత వివిధ గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్నారు. వారి గ్రామంలో కొన్ని రోజుల నుండి వీధిలైట్లు లేక ఇబ్బందిపడుతున్నారు. షేక్ మదార్‌సేన్ కుమారుడు షేక్ బాబర్, ఎడవెల్లి అనసూయమ్మ అప్పారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు ఎడవెల్లి నరేందర్ రెడ్డి, ఎడవెల్లి సంజీవరెడ్డి జ్ఞాపకార్థం ఎడవెల్లి అఖిల్‌రెడ్డి అనే యువకులు ఎస్‌విఆర్ ఫౌండేషన్ తరపున సుమారు రూ.1లక్షా యాభై వేల విలువ గల 100 ఎల్ఈడి లైట్లను గ్రామంలోని నాల్గవ, ఐదవ వార్డులలోని స్తంబాలకు ఎల్ఈడి లైట్లను అమర్చారు.

## జాగృతి జెండా ఎగురవేస్తాం

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్**: వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో రాష్ట్రంలో జాగృతిజెండాను ఎగురవేస్తామని తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం సూర్యాపేట జిల్లాలో జరిగిన జాగృతి జనం బాటలో బాగంగా హుజూర్‌నగర్ కెఎల్ఎన్‌రావు నివాసంలో ఏర్పాటు చేసిన ఆమె మాట్లాడారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో మంత్రి ఉన్న అభివృద్ధిలో వెనుక బడిందన్నారు. స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో మంత్రి వైఫల్యం కనిపిస్తుందని కవిత ఆరోపించారు. పేరుకే 100 పడకల ఆసుపత్రి అయినా సరిఫడా వైద్యులు, సిబ్బంది లేక సకాలంలో వైద్యం అందక రోగులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఉన్న పరిశ్రమల కాలుష్యాన్ని నియంత్రించడంలో ప్రభుత్వం ఎలాంటి నియంత్రణ చర్యలు చేపట్టకపోవడం శోచనీయమని మండిపడ్డారు. ప్రభుత్వం కృష్ణా జలాలను కాపాడి భవిష్యత్ తరాలకు అందించాలన్నారు. 30వేల ఎకరాలకు నీరు అందించే మూసి నది గేట్లు ఊడిపోయిన పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. పులిచింతల ప్రాజెక్టు నిర్మాణ సమయంలో 13 వేల ఎకరాల సున్నపుగని నిక్షేపాలున్న భూములను కోల్పోయిన ఈ ప్రాంత ప్రజలకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదన్నారు.





## విపిఎల్ ప్రీమియం లిగ్ మ్యాచ్ ప్రారంభం

**ప్రజాపక్షం/బీబీనగర్ :** గత కొంతకాలంగా మండలంలోని వెంకిర్యాల గ్రామంలో విపిఎల్ ప్రీమియర్ లీగ్ మ్యాచ్ ఆరవ సెషన్ దిగ్విజయంగా ముగించుకొని ఏడవ సెషన్‌లోకి అడుగుపెడుతున్న క్రీడాకారులను సామాజిక కార్యకర్త భాస్కర్ ఆనంద్ అభినందించారు. అనంతరం ఆదివారం మండలంలోని వెంకిర్యాల గ్రామంలో విపిఎల్ క్రికెట్ టోర్నమెంటు సామాజిక సేవా కార్యకర్త గాయపాక భాస్కర్ మ్యాచ్ ప్రారంభించిన అనంతరం తన తండ్రి గాయపాక లక్ష్మయ్య జ్ఞాపకార్థం క్రీడాకారులకు రూ.15 వేల ప్రైజ్ మనీ అందజేశారు. అనంతరం క్రీడాకారులకు అన్నదానం నిర్వహించారు.

## శుభాకాంక్షలు తెలిపిన గౌడ యువజన సంఘం



**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మేజర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచిగా ఎన్నికైన గరిక సత్యనారాయణను నీర్నేముల గౌడ యువజన సంఘం వారు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీర్నమల కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడు సుర్వి బాలరాజు గౌడ్, సత్యం గౌడ్, మల్లేష్ గౌడ్, శివకృష్ణ గౌడ్, రమేష్ గౌడ్, సురేష్ గౌడ్, సతీష్ గౌడ్, నవీన్ గౌడ్, రాకేష్ గౌడ్, కాటం రాజు గౌడ్, నవీన్ గౌడ్ పాల్గొన్నారు.

## నోముల నర్సిరెడ్డి మృతి బాధాకరం

**ప్రజాపక్షం/వలిగొండ :** మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు ఏదుల్లగూడెం గ్రామానికి చెందిన నోముల నర్సిరెడ్డి ఆదివారం తెల్లవారుజామున నాలుగున్నర గంటలకు అనారోగ్యంతో మరణించగా ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో నర్సిరెడ్డి పార్థివదేహానికి ఉద్యమకారుల ఫోరం నాయకులు పూలదండ వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి మాట్లాడుతూ మలిదశ ఉద్యమంలో ప్రతి కార్యక్రమంలో నర్సిరెడ్డి ముందుండి పాల్గొనేవాడని ఆయన లేని లోటు తీర్చలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎక్కలదేవి శ్రీనివాస్, దండ మల్లికార్జున్, సత్తయ్య పాల్గొన్నారు.



# ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి..

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా భువనగిరి మండలంలోని తాజ్‌పూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత తొలి ఉపాధ్యాయురాలిగా ఆడపిల్లల చదువుకై, స్త్రీల స్వేచ్ఛా హక్కు కోసం వారు చేసిన ఎన్నో సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సామాజిక వేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి నరేందర్, ఉపసర్పంచ్ వరిగంటి కృష్ణ, వార్డు




సభ్యులు పల్లెపాటి కృష్ణ, మహ్మద్ గాలిబ్బి యాకుబ్, బొమ్మారపు రామక్రిష్ణ, బొమ్మారపు లక్ష్మి బాలరాజు, బీట్కూరి మహేష్, వరిగంటి మానస నాగరాజు, షేక్ అహ్మద్, గ్రామ పంచాయతీ సిబ్బంది, అగ్రికల్చర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ చట్టాన్ని యదావిధిగా కొనసాగించాలి




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ఉపాధి హామీ చట్టాన్ని యదావిధిగా కొనసాగించాలని రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు డిమాండ్ చేశారు. ఆదివారం ఎంవిఎన్ భవన్‌లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కమిటి ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపెల్లి సైదులు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తుందని ఆరోపించారు. జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు అధ్యక్షతన జరిగిన సమావేశంలో తల్లమల్ల హస్సేన్, మల్లు నాగార్జున్ రెడ్డి, ఎల్ భద్రయ్య, లింగా నాయక్, కోట గోపి, బొమ్మిడి లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌సి బాలుర హాస్టల్‌లో కైట్ ఫెస్టివల్

**ప్రజాపక్షం/డిండి;** ప్రభుత్వ ఎస్సి బాలుర వసతి గృహం డిండి(గుండ్లపల్లి) నందు ఆదివారం హాస్టల్ విద్యార్థులు సంక్రాంతి గాలిపటాల పండుగ ఉత్సాహంగా జరుపుకున్నారు. వసతి గృహ సంక్షేమ అధికారి నాగరాజు విద్యార్థులందరికి గాలిపటాలను అందించి విద్యార్థులచే గాలిపటాలను ఎగురవేసేలా ఆనందమైన కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లలను తమ ఇంటిని మరిపించే విధంగా ఉన్నతాధికారుల సూచనల మేరకు కైట్ ఫెస్టివల్ నిర్వహించారు. సంక్రాంతి సెలవుల్లో ఇంటి వద్ద ఎంతో ఆనందంగా ఎగరేసే గాలిపటాలను విద్యార్థులు ముందే ఎగరేసేలా హాస్టల్ విద్యార్థులకు కైట్ ఫెస్టివల్ నిర్వహించడం సంతోషంగా ఉందని విద్యార్థులు సంబరపడ్డారు. ఈకార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ నాగరాజు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/చింతపల్లి :** మండల పరిధిలోని తీదేడు గ్రామానికి చెందిన కొంగ రామచంద్ర ఇటీవల మృతి చెందాడు. మృతుడి దశదిన కర్మ సందర్భంగా ఆదివారం ఆ గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్‌రెడ్డి మృతుడి కుటుంబానికి ఐదు వేల రూపాయల ఆర్థిక సాయంతో పాటు 50 కేజీల బియ్యం అందజేశారు. అదేవిధంగా వార్డు మెండర్ మాధగోని కృష్ణ గౌడ్ 25 కిలోల బియ్యాన్ని అందజేశారు. గ్రామ సర్పంచ్ మృతుడి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రమణారావు, పార్వతమ్మ, కృష్ణ గౌడ్, రెడ్డి పద్మ పరమేష్, పురుషోత్తం రెడ్డి, సిమర్ల శ్రీను యాదవ్, తిరుపతయ్య, మోహన్ గౌడ్, వెంకటయ్య, మల్లయ్య, వెంకటయ్య, దేవయ్య, శంకర్, శ్రీశైలం, అనిల్, రామలింగం, బిక్షమయ్య, రాములు పాల్గొన్నారు.





## చీరల పంపిణీ

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** మండలంలోని చీకటిమామిడి గ్రామంలో ఆదివారం గ్రామ సర్పంచ్ తిరుమణి నాగరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ రాగుల బలరాం, ఉప సర్పంచ్ జూపల్లి భూమయ్య, వార్డు సభ్యులు బూడిద నాగరాజు విజయలక్ష్మి, గోలిపల్లి సుధాకర్ రెడ్డి, మనుక రాజు యాదవ్, జూపల్లి సాయికుమార్, మోత్కుపల్లి ప్రేమలత రాజు, దండు కృష్ణమూర్తి, బూడిద సంతోష సాయి, కాసుల స్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.



## మున్సిపాలిటీ ఎన్నికలలో సత్తా చాటాలి

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలిచి సత్తా చాటాలని భారతీయ జనతా పార్టీ పోచంపల్లి మున్సిపల్ పట్టణ శాఖ పిలుపునిచ్చింది. ఆ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ అధ్యక్షులు డబ్బికార్ సాహెష్ అధ్యక్షతన ఆదివారం పట్టణ ముఖ్య నాయకుల సమావేశం పోచంపల్లిలో ఏర్పాటు చేయడం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పోచంపల్లి పట్టణంలో అత్యధిక స్థానాలు గెలిచి బీజేపీ పవర్ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా రాష్ట్ర నాయకులు పట్టణ ఇంచార్జీ దాసరి మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు గూడూరు నర్సోత్తమ్ రెడ్డి, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఎన్నం శివ కుమార్, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండల పరిధిలోని బోగారం గ్రామానికి చెందిన కూనూరు అంజయ్య అనారోగ్యంతో మరణించారు. గ్రామ సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్, అంజయ్య మృతదేహానికి పూలమాలవేసి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపి, మనోధైర్యం చెప్పి ఏ కష్టం వచ్చినా ఆదుకుంటానని రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, గ్రామ పెద్దలు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## అఖిలపక్ష సమావేశం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** త్వరలో జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేసే రాజకీయ పార్టీల సమావేశం నేడు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి ఒక ప్రకటన తెలిపారు. మున్సిపల్ ఎన్నికలు పురపాలక సంఘం, పోచంపల్లి ముసాయిదా ఓటర్ల జాబితాకు సంబంధించి అభ్యంతరములు, సలహాలు సూచనలు అందజేయుటకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఉ గం 11లకు మునిసిపల్ కార్యాలయమునందు సమావేశము ఉన్నట్లు తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరం

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తుర్కపల్లి మండలం కేంద్రంలో తారక్ డయాగ్నొస్టిక్ సెంటర్ నందు ఉచిత వైద్య శిబిరం, కళా తారక్ డయాగ్నొస్టిక్ సెంటర్ నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరం నందు తుర్కపల్లి గ్రామ పరిసర ప్రాంత ప్రజలకు ఉచితంగా బిపి, షుగర్, న్యూరోపతి, ఉపరితిత్తుల పిఎఫ్టి పరీక్షలు నిర్వహించి ప్రముఖ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ సిహెచ్ రాజకుమార్‌చే ఉచిత కన్సల్టేషన్ నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరం నందు 100 మంది వరకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు తారక్ డయాగ్నస్టిక్స సెంటర్ నిర్వాహకులు కొండల్ రెడ్డి, పడిగం భానుశంకర్ తెలియజేశారు.





## టిపిసిసి అధ్యక్షుడిని కలిసిన బుర్రి బాలచందర్

**ప్రజాపక్షం/బీబీనగర్ :** నూతన సంవత్సరం సందర్భంగా బీబీనగర్ మండలం పడమటి సోమవారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర నాయకులు బుర్రి బాలచందర్ టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని వారి నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆత్మీయ సన్మానం



**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మోటకొండూరు కురుమ సంఘం అధ్యక్షులు బాల్ద సిద్ధులు, కార్యవర్గ సభ్యులు ఆధ్వర్యంలో నూతన గ్రామ పంచాయతీ సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్, వార్డు సభ్యులు బాల్ద సంధ్య మధు, రేగు మల్లేష్, నకిర్త యాదమ్మ ఉప్పలయ్య, బుగ్గ సిద్ధులు, ఆలేటి నాగరాజు, బుగ్గ నాగరాజు, జూకంటి మధులకు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కురుమ సంఘం అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు కురుమ కులస్తులు యువకులు పాల్గొన్నారు.

## ముగ్గురు మృతుల కుటుంబాలకు చేయూత



**ప్రజాపక్షం/డిండి;** డిండి పట్టణంలో ఇటీవల మృతి చెందిన యార్వ రాజు, పొలం సత్తయ్య, కాంపల్లి పద్మ కుటుంబ సభ్యులకు ఆదివారం చేయూత ఫౌండేషన్ తరుపున ఒక్కో కుటుంబానికి రూ. 10వేల ఆర్థిక సహాయాన్ని చేయూత ఫౌండేషన్ సభ్యులు అందజేశారు.

## లూయి బ్రెయిల్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వెల్మజాల గ్రామపంచాయతీ ఆవరణలో ఆదివారం వికలాంగుల హెల్పింగ్ సొసైటి అధ్యక్షుడు సింగారం రమేష్ ఆధ్వర్యంలో లూయి బ్రెయిల్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆయన మాట్లాడుతూ ఫ్రెంచ్ విద్యావేత్త, ప్రపంచ అందులకు జ్ఞాన కవటాలను ప్రసాదించిన సృష్టికర్త లూయి బ్రెయిల్ అని ఆయన అన్నారు.ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచు కురుమిళ్ళ కవిత శ్రీనివాస్, ఉప సర్పంచు కచ్చిగళ్ల మహేందర్, సామాజిక వేత్త పురుషోత్తం, సంఘబంధం అధ్యక్షురాలు రేణుక, మంజుల పాల్గొన్నారు.



## మంత్రి అభ్యర్థిగా ఎవరినైనా గెలిపించుకోవాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** నల్లగొండ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల ఖరారులో రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిదే తుది నిర్ణయమని నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు.త్వరలో జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో మాజీ కౌన్సిలర్లు,అన్ని వార్డుల బూత్ ఇన్చార్జిలు,ముఖ్య నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డు కౌన్సిలర్ల పార్టీ టికెట్ కేటాయింపుకు సంబంధించి ఇప్పటివరకు ఎవ్వరికీ హామీ ఇవ్వలేదని స్పష్టం చేశారు.పట్టణంలో 48 వార్డులు ఉండగా రిజర్వేషన్ల ప్రకారం సీట్లు కేటాయించిన తర్వాత గెలుపొందే వారికి మంత్రి కోమటి రెడ్డి నాయకత్వంలో వార్డు కౌన్సిలర్ల అభ్యర్థులను ఖరారు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మి శ్రీనివాస్,వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్,పలువురు మాజీ కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు,పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీని డిస్టర్బ్ చేయదు



**ప్రజాపక్షం/మునుగోడు:** మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి సంబంధంలేని చలముల కృష్ణారెడ్డి ఇతర పార్టీ వ్యక్తులకు కాంగ్రెస్ పార్టీ కండువల్ కప్పి మునుగోడు నియోజకవర్గం లో పార్టీ చీలికలు తేవద్దని మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు చలామల కృష్ణారెడ్డి పై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరలేదని కాంగ్రెస్ పార్టీకి చలమల కృష్ణారెడ్డికి ఎలాంటి సంబంధం లేదని గతంలో యాదాద్రి,నల్లగొండ జిల్లాల కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తేల్చి చెప్పారని గుర్తు చేశారు.మునుగోడు అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు అండగా ఉంటున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో పనిచేసేందుకు కార్యకర్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మునుగోడులో కాంగ్రెస్ పార్టీలో చేరికలు అంటూ కృష్ణారెడ్డి హుషారు చేస్తే భవిష్యత్తులో మునుగోడులో తిరుగనియ్యమని హెచ్చరించారు.కృష్ణారెడ్డి ద్వారా పార్టీలోకి వచ్చిన వారిని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా పరిగణించలేమని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నూతన సర్పంచులు ఉపసర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శ్రీకారం



**ప్రజాపక్షం/నాంపల్లి:** మండలంలోని రాందాస్ తండ గ్రామపంచాయతీ పరిధిలో విధులలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంప చెట్లు మరియు ఖాళీ స్థలంలో వున్న పిచ్చి మొక్కలను ఆదివారం స్థానిక సర్పంచ్ మెగావత్ చిట్టి శ్రీనివాస్ నాయక్,ఉపసర్పంచ్ మెగావత్ రమేష్ కొబ్బరికాయ కొట్టి అభివృద్ధి పనులుకు శ్రీకారం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానన్నారు.ప్రజలందరూ గ్రామాభివృద్ధి కొరకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎస్,తావుర్య,ఎం కృష్ణా,వి.రమేష్,ఎం.రవి మాజీ ఉప సర్పంచ్ ఎం.సందీప్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాజాపేట తండాలో ఉచిత దంత వైద్య శిబిరం

**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండలంలోని రాజాపేట తండా గ్రామ పంచాయితీ పరిధిలో ఉచిత దంత వైద్య శిబిరము మాజీ సర్పంచ్ మారగోని వెంకటయ్య యాదవ్ సమక్షంలో ఆదివారం నిర్వహించారు. నల్లగొండ అద్విక్ దంత వైద్యశాల సౌజన్యంతో డాక్టర్ యామా అజయ్ కుమార్, వైష్ణవి,ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరం నిర్వహించి రోగులకు, పిప్పి పళ్ళు, గార,పాచి,ఎత్తు,వంకర పళ్ళు వ్యాధులకు చికిత్స చేశారు. అనంతరం రోగులకు మందులను పంపిణీ చేశారు. అత్యవసర శస్ర చికిత్సల కోసం నల్లగొండకు రోగులను తరలించేందుకు ఏర్పాట్లు చేస్తామని వైద్య నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామస్తులు చెరుపల్లి ఈశ్వర్, మల్లేష్, నరేష్, రాజు,జయప్రకాష్,భాస్కర్,బుచ్చప్ప,సాయి తేజ, తదితరులు పాల్గొన్నారు.




## ఉచిత పరీక్షల శిబిరాన్ని సద్వినియోగం

**ప్రజాపక్షం/నకిరేకల్ :**ప్రతినెల మొదటి ఆదివారం గ్రామంలో నిర్వహించే ఉచిత షుగర్ పరీక్షల శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ఆడెపు రాఘవులు కోరారు.ఆదివారం మండలంలోని నెల్లిబండ గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత షుగర్ పరీక్షల శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ యానాల శేఖర్ రెడ్డి,నాయకులు యానాల కృష్ణా రెడ్డి,ఆలయ చైర్మన్ యానాల యాదగిరి రెడ్డి,నాయకులు యానాల సంజీవరెడ్డి, ముసుకు పుల్లయ్య,సుదర్శన్ రెడ్డి,శ్రీనివాసరెడ్డి, అరుణ్ కుమార్,మద్ది శశి పాల్గొన్నారు.





## గాదరి కిషోర్ పూజలు

**ప్రజాపక్షం/అర్వపల్లి :** తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఆదివారం కుటుంబ సమేతంగా శ్రీయోగానంద లక్ష్మి నృసింహ స్వామి ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు ఆయనకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. స్థానిక నాయకులు మాజీ జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో గాదరి కిషోర్ కుటుంబ సభ్యులను గజమాలతో సన్మానించారు.

రాజగోపుర నిర్మాణానికి చొరవ తీసుకోవాలి...

శ్రీయోగానంద లక్ష్మి నృసింహ స్వామి ఆలయానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్‌ను ఆలయ చైర్మన్ అనిరెడ్డి రాజేంద్రరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. స్వామివారి రాజగోపుర నిర్మాణం గతంలో ప్రారంభమై నిర్మాణానికి నోచుకోలేదని నిర్మాణం పూర్తయ్యేలా చొరవ చూపాలని కోరారు.

## టియుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/నకిరేకల్ :**తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫడరేషన్ టియుటిఎఫ్ నల్లగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆదివారం నకిరేకల్ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలోనకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం,స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంబయ్య కలిసిఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్,పిఎసిఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వరరావు,నాయకులు పన్నాల రాఘవరెడ్డి,గాదగోని కొండయ్య, ఫడరేషన్ అధ్యక్షులు వంగూరు నారాయణ యాదవ్,ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## బొడ్రాయి ముత్యాలమ్మ-కోటమైసమ్మ తృతీయ వార్షికోత్సవాలు



**ప్రజాపక్షం/నకిరేకల్ :**మండలంలోని నెల్లిబండ గ్రామంలో నిర్వహించనున్న శీతల పరమేశ్వరి బొడ్రాయి ముత్యాలమ్మకోటమైసమ్మ తృతీయ వార్షికోత్సవాల ఆహ్వాన కరపత్రాలను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తన క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ఆవిష్కరించారు.ఈ ఉత్సవాలు జనవరి 24,25 తేదీల్లో నిర్వహించనున్నారు.24న ఉదయం గణపతి పూజ,పుణ్యా వచనము,రక్షాబంధనం,జలబిషేకము 25న అర్చనలు అనంతరం అమ్మవారికి బోనాల సమర్పణ ఉంటుందని ఆలయ కమిటీ తెలిపింది.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి అనుగ్రహం పొందాలని కోరా రు.ఈ కార్యక్రమంలో నెల్లిబండ గ్రామ సర్పంచ్ రాఘవులు,పిఎసిఎస్ చైర్మన్ నాగులవంచవెంకటేశ్వరరావు యానాల కృష్ణారెడ్డి,ఖర్ రెడ్డి, యాదగిరి రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,సంజీవరెడ్డి,పుల్లయ్య పాల్గొన్నారు.

## హెల్మెంట్ లేకపోతే నో పెట్రోల్

**ప్రజాపక్షం/నాంపల్లి:** గత కొన్ని ఏళ్లుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో రికార్డుల ప్రకారం దాదాపు 31.5 శాతం వ్యక్తులు హెల్మెట్ ధరించకపోవడం వల్ల చిన్న చిన్న ప్రమాదాల్లో తలకు తగిలే గాయాలతో చనిపోవడం జరుగుతుందన్నారు.ప్రమాదాలను నివారించుట కొరకు 2026 జనవరి నెల మొత్తం నేషనల్ రోడ్ రోడ్ సేఫ్టీ అవేర్నెస్ 2026 లో హెల్మెట్ ధరించకుండా పెట్రోల్ పోయించు కోడానికి పెట్రోల్ బంకుకు వెళ్ళినట్లయితే ఎట్టి పరిస్థితులలో పెట్రోల్ పోయకూడదని ఎస్ఐ లింగారెడ్డి హెచ్చరించారు.

## ఇద్దరు వ్యక్తుల సస్పెన్షన్

**ప్రజాపక్షం/అర్వపల్లి :** తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం అర్వపల్లి గ్రామానికి చెందిన కొప్పోజు వెంకన్న, బైరబోయిన సంతోష్‌లు బిఆర్ఎస్ పార్టీ కార్యకలాపాలకు వ్యతిరేకంగా పనిచేసినందున పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగిందని పార్టీ మండల అధ్యక్షులు గుండగాని సోమేష్ గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/గరిడేపల్లి :** మండలంలోని పొనుగోడు గ్రామంలో ఇటీవల మృతి చెందిన చిలక జానయ్య కుటుంబానికి మాజీ ఎంపిపి కటకం రమేష్ రూ.5వేలు ఆర్థిక సహాయం ఆదివారం అందజేశారు. జానయ్య కుమారుడు సంజయ్ ఉన్నత విద్య కొనసాగించేందుకు ఆర్థిక సహాయం అందజేశారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలనే సంకల్పంతో సహాయం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సంజయ్ కుటుంబ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బత్తిని గురుస్వామి, నేలపట్ల వెంకటేశ్వర్లు, నాగయ్య పాల్గొన్నారు.

## మిజోరం రాష్ట్ర గవర్నర్‌ను కలిసిన సంకినేని



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** మిజోరం రాష్ట్ర గవర్నర్ జనరల్ వికె సింగ్‌ను ఆదివారం ఐజాల్‌లోని లోక్ భవన్ (రాజభవన్‌లో) బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వర రావు కుటుంబ సమేతంగా మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్ విశిష్ట నాయకత్వం, ప్రశంసనీయమైన ప్రజాసేవ, రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధి పట్ల ఆయన చూపుతున్న నిరంతర నిబద్ధతను సంకినేని వారి కుటుంబ సభ్యులకు తెలిపారు.

## స్వర్ణగిరిలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పూజలు

**ప్రజాపక్షం/భువనగిరి :** యాదాద్రి జిల్లా భువనగిరిలోని స్వర్ణగిరిలో శ్రీ వెంకటేశ్వర స్వామిని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్ ఆదివారం దర్శించుకున్నారు. ముక్కోటి ఏకాదశి పునస్కరించుకొని ఎనిమిది రోజులపాటు జరిగే ఉత్సవాల్లో వారు పాల్గొన్నారు. ముందుగా స్వర్ణగిరిలోని జల నారాయణ స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం స్వామివారి సుప్రభాత సేవలో పాల్గొన్నారు. వేద పండితులు వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం స్వర్ణగిరిలోని ఉప ఆలయాలను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు మానేపల్లి రామారావు, మానేపల్లి మురళీకృష్ణ, మానేపల్లి గోపికృష్ణ, బీజేపీ జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్ పాల్గొన్నారు.



# బాధితులకు బిఆర్ఎస్ భరోసా

**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ పెద్ద చెరువును అక్రమించుకున్నారని వారం రోజుల్లోగా సమాధానం ఇవ్వాలని చెన్నైగ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు రెవిన్యూ అధికారులు 372 మందికి నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. నోటీసుల జారితో కంటి మీద కునుకు లేకుండా భయాభ్రాంతులకు గురవుతున్నపట్టణ పరిధిలోని సాయిబాబా థియేటర్ సమీపంలోని వీధులలో రేకుల ఇల్లు, గుడిసెలు తిరిగి బాధితులను ఆదివారం మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ గుండెధైర్యం చెప్పి ఓదార్చారు. నోటీసులు జారీ చేసిన 372 మందిలో 200 మంది దారిద్రరేఖకు దిగువ భాగానే ఉండి కూలి నాలి చేసుకునే నిరుపేదలు ఉండటం గమనార్హం. 50 సంవత్సరాల నుండి ఇక్కడే జీవిస్తున్నామని 40 గజాల స్థలంలో ఇల్లు కట్టుకుని పొట్టకూటి కోసం కూలికెళ్తూ బతుకుతుంటే ఈ మాయదారి నోటీసులతో కంటిమీద కునుకు లేదని తమ గోడును వెళ్లబోసుకున్నారు.



వేల గజాల అక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని, మా మీద ఈ జులుం ఏమిటని కన్నీటి పర్యంతమయ్యారు. మమ్మల్ని చంపిన తర్వాతే మా ఇల్లు కూలగొట్టాలని మాజీ ఎమ్మెల్యే ఎదుట స్పష్టం చేశారు. ఎవరు అధైర్యపడాల్సిన అవసరం లేదని, మీ పక్షాన న్యాయ, ప్రత్యక్ష పోరాటం చేస్తానని బాధితులకు భరోసా ఇచ్చారు. ఆయన వెంట బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎస్‌కె నయీం, మాజీ కౌన్సిలర్ చింతల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# బ్రెయిలీనీ ఆదర్శంగా తీసుకోవాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** లూయిస్ బ్రెయిలీ నీ ఆదర్శంగా తీసుకొని జీవితంలో, విధి నిర్వహణలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఏబిసిబీ ఉపాధ్యక్షుడు డ్వాబ్ ప్రధాన కార్యదర్శి పొనుగోటి చొక్కా రావు కోరారు. డెవలప్మెంట్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ది బ్లైండ్ ఆధ్వర్యంలోని సురదాస్ భవన్‌లో లూయిస్ బ్రెయిలీ 217 వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ అంధుల పాఠశాల పూర్వ విద్యార్థులు,డ్వాబ్ కార్యవర్గం లూయిస్ బ్రెయిలీ విగ్రహానికి పూలమాలలువేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా చొక్కా రావు మాట్లాడుతూ నేడు ప్రపంచ బ్రెయిలీ దినోత్సవం,దృష్టి లోపంతో జీవిస్తున్న ప్రజలను ప్రభావితం చేసే సమస్యలపై అవగాహన పెంచడానికి అంకితం చేయబడిన రోజు అన్నారు.బ్రెయిలీ అక్షరాస్యత దాదాపు రెండు శతాబ్దాలుగా అంధుల జీవితాలను మార్చివేసిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు దామోదర్ రావు,యాదగిరి,అమరేందర్,పరమేశ హెచ్‌డిఎఫ్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్‌సైదులు,నరేష్,మల్లయ్య సతీష్, సైదులు,క్రాంతి,రాజ్యలక్ష్మి,రాజేశ్వరి,సరిత వెంకన్న,గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం

**ప్రజాపక్షం/రామన్నపేట :** బిజెపి పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో బిజెపి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. సమావేశంలో బీజేపీ రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం పాల్గొని సర్పంచ్, ఉప సర్పంచ్‌లను సన్మానించి, జరగబోవు ఎంపీటీసీ ఎన్నికల్లో ఇప్పటిలాగానే బిజెపి ,బిఆర్ఎస్ కలిసి విజయం సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నుండి 25 మంది బిజెపిలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు బండ మధుకర్ రెడ్డి, కన్నెకంటి వెంకటేశ్వరాచారి, మొగిలయ్య, సిరిపురం గ్రామ బిజెపి బిఆర్ఎస్ నాయకులు ఏళ్ల సంజీవ రెడ్డి, రాపోలు స్వామి, జె లక్ష్మీనారాయణ, బండ శ్రీనివాస్ రెడ్డి, పున్న



వెంకటేశం, కే.ముత్తయ్య పాల్గొన్నారు. అలాగే బిజెపి సిరిపురం గ్రామశాఖ నూతన కార్యవర్గాన్ని అధ్యక్షునిగా ఏలే వెంకట నర్సయ్య, ప్రధాన కార్యదర్శి గజం సత్యనారాయణను ఎన్నుకున్నారు. రాబోయే రోజుల్లో పార్టీనీ గెలుపుబాటలో తీసుకువెళ్లాలని తీర్మానించారు.

## రామయ్య కుటుంబాన్ని పరామర్శ

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బుర్జుబావి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చెట్లపల్లి రామయ్య ఇటీవల మరణించడం జరిగింది. ఆదివారం రామయ్య కుటుంబాన్ని ఆలేరు మాజీ ఎంఎల్‌ఎ బూడిద భిక్షమయ్య గౌడ్ పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట మందాడి రామకృష్ణరెడ్డి, ఎండి. ఖలీల్, గ్రామస్తులు ఉన్నారు.



## సర్పంచ్‌కు సన్మానం

**ప్రజాపక్షం/మాడుగులపల్లి :** మండలంలోని చిరుమర్తి గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన విశ్వబ్రాహ్మణ ముద్దుబిడ్డ బ్రహ్మశ్రీ కూరెళ్ళ వెంకట చారి నాగమణి దంపతులను మిర్యాలగూడ విశ్వబ్రాహ్మణులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సంఘం మాజీ అధ్యక్షులు అశోక్ చారి,నారాబత్తుల ప్రవీణ్ చారి,పర్వతం బ్రహ్మచారిలు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులు రాజ్యాధికారం దిశగా పయనించి భవిష్యత్తులో మరెన్నో పదవులు అధిరోహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో యాదగిరి చారి,సలివోజు సైదాచారి తదితరులు పాల్గొన్నారు.





## శ్రీచైతన్యలో సంక్రాంతి సంబురాలు

**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ పట్టణ పరిధిలోని శ్రీచైతన్య రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ముందస్తుగానే సంక్రాంతి సంబురాలను ఆదివారం కన్నుల పండుగగా జరుపుకున్నారు. తొలుత భోగిమంటలతో చలి కాచుకుని ఆ తర్వాత మహిళ ఉపాధ్యాయులు రంగవల్లులను తీర్చిదిద్దారు. అనంతరం హరిదాసుల వేషధారణలో చిన్నారులు, గంగిరెద్దుల సయ్యాట అలరించింది. సంక్రాంతి పండుగలో ప్రత్యేకమైన బొమ్మల కొలువు, పొంగలి వంట ఏర్పాటు చేయడం విశేషం. ఈ వేడుకలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో పాటు ప్రిన్సిపాల్ గోపాలస్వామి, డీన్ శేఖర్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వీరేశం పరామర్శ



**ప్రజాపక్షం/నకిరేకల్ :**మున్సిపాలిటీ పరిధి లోని 6వ వార్డుకు చెందిన శిగ జయమ్మ అనారోగ్యంతో మృతి చెందారు.ఈ సందర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి,కుటుంబసభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ చౌగాని రజిత శ్రీనివాస్,పీఏసీఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర రావు,గాజుల శ్రీనివాస్,మట్టిపల్లి వీరు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పట్టువస్త్రాలంకరణ



**ప్రజాపక్షం/నకిరేకల్ :** పట్టణంలోని కమల్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో జంపాల క్రాంతి కుమార్స్వాతి దంపతుల కుమార్తె,కుమారుడి నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవ వేడుకల్లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్,నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.

## హరీశ్‌రావును కలిసిన చిరుమర్తి



**ప్రజాపక్షం/నకిరేకల్ :**తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావును నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆదివారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.వారి వెంట మాజీ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్, తదితరులున్నారు.

## జయమ్మ మృతి పట్ల దైద సంతాపం

**ప్రజాపక్షం/నకిరేకల్:** నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు కు చెందిన జడ్పి సీనియర్ అసిస్టెంట్ శిగ పురుషోత్తం మాతృమూర్తి శిగ జయమ్మ మృతి చెందారు.వారిమృతిపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఆయనమృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.





## యుగేందర్‌రెడ్డికి సన్మానం


**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** కొండమల్లేపల్లి గ్రామ పంచాయతీ సర్పంచుగా ఎంఎల్‌ఏ బాలునాయక్ ఆశీర్వాదంతో, మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిల మద్దతుతో భారీ మెజార్టీతో అఖండ విజ యం సాధించిన పసునూరి యుగేందర్‌రెడ్డిని ఆది వారం బాల్య మిత్రులు ఆయనను నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. చిన్ననాటి మిత్రుడు సర్పంచుగా గెలుపొందినందుకు తమకు ఆనందంగా ఉందని వారు తెలియజేశారు. ఈకార్యక్రమంలో నారోజు రవిచారి, బూడిద వెంకటయ్య, మంచుకొండ విజయ్, అలుగుబెల్లి గోవింద్ రెడ్డి, తాడిశెట్టి కృష్ణ, చెన్నూరి లింగం, గుంటోజు శ్రీనివాస్, గందె సత్యనారాయణ, చెన్నగోని దశరథ, పంగ యాదయ్య పాల్గొన్నారు.

## మోటార్ల వైర్లు దొంగిలించిన గుర్తుతెలియని దుండగులు

**ప్రజాపక్షం/మునుగోడు:** మండల కేంద్రంలో నల్లగొండ రోడ్డు బ్రిడ్జి కింద పరివాహక వాగు నుండి మోటార్ల వైర్లు గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించిన సంఘటన ఆదివారం రాత్రి తెల్లవారుజామున చోటుచేసుకుంది.బాధిత రైతులు,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలో దొమ్మటి శ్రీను తండ్రి బిక్షమయ్య అనే వ్యక్తి తోపాటు మరి కొంతమంది రైతులకు సంబందించి వాగు లో ఉన్నటువంటి మోటార్ల వైర్లను రాత్రి సమయంలో ఎవరో గుర్తు తెలియని దుండగులు వైర్లు కట్ చేసుకొని వెల్లినట్లు రైతులు గుర్తించారు.సదరు రైతులు తమ మోటార్ల వైర్లు దొంగలించినట్లు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుగుతున్నట్లు స్థానిక ఎస్ఐ ఇరుగు రవి తెలిపారు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో వైరా పట్టణ కాంగ్రేస్ పార్టీ నాయకులు ఫనితి సైదులు వినతితో ఏడో వార్డులో సరిపూడి కోటేశ్వర రావు ఇంటి వద్ద నుంచి బండారు శ్రీను ఇంటి వరకు సిసి రోడ్డు డ్రైనేజీ నిర్మాణానికి వైరా ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఫనితి సైదులు వైరా ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, కాంగ్రేస్ పార్టీ వైరా మండల పట్టణ అధ్యక్షులు శీలం నర్సిరెడ్డి, ఏదునూరి సీతారాములు, ఏఎంసి చైర్మన్ బోళ్ళ గంగారావు, పోటు మధు, పైడిపల్లి శ్రీను, చెరుకూరి శ్రీను, సరిపూడి కోటేశ్వరరావు, చెరుకూరి గోపాలరావు, వీరంశెట్టి సీతారాములు, మందూరు రవి, ఫణితి వెంకటేశ్వర్లు, ఫణితి నాగార్జున, ఫనితి అశోక్, ఫణితి పుల్లయ్య, కంద్రా శ్రీను, సింగ్ సుధాకర్, బండారు ఉపేందర్, ఫనితి ఉదయ్ సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## లక్ష రూపాయల కోసం నిండు ప్రాణాన్ని పొట్టన పెట్టుకుంటారా...

**రాజేష్ మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి : జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**



**ప్రజాపక్షం/కోదాడ :** లక్ష రూపాయల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం దయలేకుండా వ్యవహరించి దళిత కుటుంబానికి చెందిన కర్ల రాజేష్‌ను పొట్టన పెట్టుకుందని జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని గాంధీనగర్‌లో ఇటీవల లాకప్‌డెత్‌కు గురైన కర్ల రాజేష్ కుటుంబాన్ని పరామర్శించి మాట్లాడారు. రాజేష్‌ను రిమాండ్ చేసి నాలుగు రోజులపాటు హింసించడం దారుణమన్నారు. దేశంలో మానవ హక్కులు లేనట్లుగా పోలీసులు అధికారులు వ్యవహరించారని విమర్శించారు. కేసు విషయంలో బిసి వర్గానికి చెందిన సిఐని మాత్రమే సస్పెండ్ చేసి అగ్రవర్ణానికి చెందిన ఎస్ఐని కాపాడటంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. రాజేష్ కేసు విషయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి స్పందించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే పద్మావతి ఎక్కడికి వెళ్లినా నాకు పిల్లలు లేరు నియోజక వర్గ ప్రజలే మా పిల్లలు అని చెప్పడం తమకు ఎంతో నచ్చిందని కానీ కర్ల రాజేష్ లాకప్ డేత్ విషయంలో ఎందుకు స్పందించడంలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జాగృతి రాష్ట్ర కార్యదర్శి కందుల మధు, రాష్ట్ర నాయకులు సంజీవ నాయక్, జితేందర్, హరి, ఎంఆర్‌పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, వడ్డెపల్లి కోటేష్ మాదిగ, కొండపల్లి ఆంజనేయులు మాదిగ, శివ, కమల్ పాల్గొన్నారు.

**జాగృతి జనంబాటకు ఘనస్వాగతం**

మేధావులతో సమాలోచన, ప్రజలతో మమేకం అనే అంశాలతో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేపట్టిన జాగృతి జనంబాట ఆదివారం కోదాడకు చేరింది. కాగా సూర్యాపేట నుండి బయల్దేరిన ఆమె బైపాస్ రోడ్డు నుండి కోదాడలోని ఖమ్మం క్రాస్ రోడ్డుగా ర్యాలీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా జన జాగృతి రాష్ట్ర కార్యదర్శి, జిల్లా ఇంచార్జి కందుల మధు ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో గిరిజన మహిళల వేషధారణలో బతుకమ్మలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఖమ్మం క్రాస్ రోడ్డు నుండి రంగా థియేటర్ వరకు జాగృతి కార్యకర్తలతో తరలి వెళ్లారు. రహదారి వెంట సెల్ఫీలు, కరచలనానికి మహిళలు, అభిమానులు ఉత్సాహం చూపించారు. కొద్ది దూరం ర్యాలీలో నడిచిన ఆమె అనంతరం తన కారులో కూర్చొని జనానికి అభివాదం చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. కెసిఆర్ బిడ్డ అంటూ కవితను చూసేందుకు జనం ఎగబడ్డారు. కాగా ఆమె రాక ఆలస్యం కావడంతో ర్యాలీలో ప్రసంగించలేదు.



## సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డికి సన్మానం

**ప్రజాపక్షం/డిండి;** నూతనంగా సర్పంచ్‌గా గెలిచిన డిండి మండలం ఎర్రగుంటపల్లి సర్పంచ్ మల్‌రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డిని ఆదివారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యానాయక్ శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి ఎర్ర నర్సింహా, శ్రీధర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పేట రాధ వెంకటయ్య, శ్రీధర్‌రెడ్డి, కళావతమ్మ, రామకృష్ణ, హరిలాల్, మోతిరాం, జైపాల్, నాగార్జున పాల్గొన్నారు.

## గర్దాస్ విక్రమ్‌ను సన్మానం



**ప్రజాపక్షం/రామన్నపేట :** మండలంలోని ఇంద్రపాల నగరంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ గర్దాస్ విక్రమ్‌ని, యువనాయకులు సింగనబోయిన గణేష్‌ని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించిన రామన్నపేట నాగార్జున పాఠశాల యాజమాన్య కరస్పాండెంట్ డాక్టర్ నాగరాజు , పాఠశాల సిబ్బంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంద్రపాలనగరం నూతన పాలకవర్గానికి అభినందనలు తెలియజేశారు.



## పోటు ప్రసాద్‌కు నివాళి

**ప్రజాపక్షం/చింతలపాలెం :** సిపిఐ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ పోటు ప్రసాద్ ప్రథమ వర్థంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రంగాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన స్థూపాన్ని ఆవిష్కరణ, అనంతరం నిర్వహించిన వర్థంతి సభలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉస్తెల నారాయణ రెడ్డి, షేక్ జియాలుద్దీన్ పాల్గొని పోటు ప్రసాద్‌కు నివాళులర్పించారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/చండూరు:** సమాచార హక్కు పరిరక్షణ సమితి ,ఎలక్షన్ వాచ్ కమిటీ 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆదివారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సమాచార పరిరక్షణ సమితి,ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్, జలసాధన సమితి అధ్యక్షులు దుష్యర్ల సత్యనారాయణ, బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి పాల్గొన్నారు.

## మిత్రుడు కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/నకిరేకల్ :** నకిరేకల్ మండలం నోముల గ్రామానికి చెందిన కనుకుల కృష్ణారెడ్డి,హైదరాబాద్‌లో ఎలక్ట్రికల్ పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు.అతని కుటుంబానికి ఎదురైన ఆర్థిక సమస్యలను గమనించి,



పూర్వ స్నేహితులు రూ.25 వేలు ఆర్థిక సహాయం అందించారు. మిత్రులు కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి పీఆర్ అండ్ ఆర్డీ కార్యాలయ సూపరింటెండెంట్ పెరుమాళ్ల కుమారి వెళ్లగా ఆమె తెచ్చిన శాలువా ఆమెకే కప్పి సన్మానించి అభినందించి పెద్ద మనస్సును చాటుకున్నారు. ఆమె ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే కూడా శుభాకాంక్షలు తెలిపి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ముందుండాలని కోరారు. కార్యక్రమంలో సుమన్ షోటోకాన్ కరాటే అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకులు బూడిద సైదులు తదితరులు ఉన్నారు.

## మోతీలాల్ నాయక్‌కు నివాళులు



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తుర్కపల్లి మండలం, పెద్ద తండా గ్రామంలో మరణించిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు భూక్య మోతిలాల్ నాయక్ మృతి పట్ల మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి విచారం వ్యక్తంచేసి, ఆదివారం ఆయన పార్థివదేహనికి పూలమాలవేసి నివాళులర్పించారు. భూక్య మోతిలాల్ మరణం తీరని లోటని అన్నారు. వారి వెంట మండల అధ్యక్షులు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, పిఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహ రెడ్డి, మాజీ ఎంపిపి బోరెడ్డి రామ్ రెడ్డి, నాయకులు భాస్కర్ నాయక్, గ్రామశాఖ అధ్యక్షులు హరి నాయక్, సోమ్లు నాయక్, బిచ్చ నాయక్, ఉన్నారు.

## బీరప్ప ఆలయంలో పూజలు



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామానికి బీటుకూరి రామ్ లక్ష్మణ్ తమ గ్రామ సర్పంచ్‌గా ర్యాకల సంతోష్ శీనివాస్ గెలుపొందాలని బీరప్ప దేవునికి మొక్కుకున్నాడు. సర్పంచ్‌గా ర్యాకల సంతోష్ శీనివాస్ గెలుపొందడంతో ఆదివారం తాజ్పూర్ గ్రామంలోని బీరప్ప ఆలయంలో బీటుకూరి రామ్ లక్ష్మణ్ 111 కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నాడు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఓరుగంటి కృష్ణ, వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, యాకూబ్, బీ.రామకృష్ణ, లక్ష్మి , బాలరాజు, మహేష్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ లేకుంటే పెట్రోల్ పోయొద్దు

**ప్రజాపక్షం/మర్రిగూడ:** రోడ్డు భద్రత మాస త్సవాలలో భాగంగా వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించేలా కర్ఠిన నిబంధనలు అమలు చేస్తున్నట్లు ఎస్సై కృష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం మండలములోని పెట్రోల్ బంకు యజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ నెల ఏడు నుంచి మండలములోని అన్ని పెట్రోల్ బంకులలో నో హెల్మెట్, నో పెట్రోల్, నిబంధన అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. పెట్రోల్ బంక్ నిర్వాహకులు పాల్గొన్నారు.

